క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనంతగిరి: విద్యుత్ లైన్‌ల కింద అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనిలో భాగంగా ఆదివారం కలెక్టర్ కార్యాలయం రోడ్, (వేదిక్ స్కూల్ నుంచి మిషన్ భగీరథ కార్యాలయం వరకు), శివారెడ్డిపేట నుంచి కొత్రెపల్లి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ పూర్ణచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అంతరాయం ఉంటుందని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

ధారూరులో..

ధారూరు: మండల పరిధిలో ధారూరు, మున్నూరుసోమారం సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల ట్రాన్స్‌కో ఏఈ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ మరమ్మతుల నిమిత్తం ఈ సబ్‌స్టేషన్ల పరిధిలో 6 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

మరుగుదొడ్డికి మరమ్మతులు

మూడేళ్లకు మూత బిగింపు



ఉపయోగంలోకి తీసుకొచ్చిన మరుగుదొడ్డి వద్ద అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

బొంరాస్‌పేట: మూడేళ్లుగా బడిలో మూత్రశాలలు లేక, మంజూరైన మరుగుదొడ్డికి మూత బిగించకపోవడంతో ఎదుర్కొంటున్న సమస్యను 'సాక్షి విజిట్'లో శనివారం ప్రచురించిన కథనానికి మండల పరిధిలోని ఎన్కేపల్లిలోఎట్టకేలకు సంబంధిత కాంట్రాక్టర్ పూజారి నర్సింలు స్పందించాడు. మధ్యాహ్నం మూత బిగించి ఉపయోగంలోకి తీసుకువచ్చాడు. దీంతో హెచ్‌ఎం జ్యోతిపరమేశ్వరి, ఉపాధ్యాయుడు మహేశ్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్త గౌరమ్మ, ఆయాలు, విద్యార్థులు, మహిళా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తికి సపర్యలు



మతిస్థిమితం లేనివ్యక్తికి కటింగ్ చేయిస్తున్న అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులు

కొడంగల్ రూరల్: మతిస్థిమితం లేని వ్యక్తికి శనివారం అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులు సపర్యలు చేశారు. రహదారిలో సంచరిస్తున్న సదరు వ్యక్తికి ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్‌కుమార్ కటింగ్, గడ్డం చేయించి స్నానం చేయించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

విజయవంతంగా కంటి ఆపరేషన్లు



ఆపరేషన్లు చేయించి స్వస్థలాలకు పంపిస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాజేందర్‌రెడ్డి

యాలాల: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో లోపాన్ని గుర్తించిన 50 మందికి శనివారం ఆపరేషన్లు చేయించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్లు పూర్తి చేసుకున్న వారిని ప్రత్యేక బస్సులో వారి సొంత గ్రామాలకు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. శంకర కంటి ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థతో పాటు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి విశేషస్పందన లభించిందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని సుమారు 230 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. దృష్టిలోపాన్ని గుర్తించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు నిర్వహించి, మందులు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం

కొందుర్గు: మండలంలోని శ్రీరంగాపూర్ చిన్న ఎల్కిచర్ల రోడ్డుకు శనివారం తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు. రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఎమ్మెల్యే వీర్లపల్లి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



తాండూరు టౌన్: ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సాధన చేస్తున్న మహిళలు



అనంతగిరి: ఎస్పీ కార్యాలయం ఆవరణలో ఎస్పీ నారాయణరెడ్డి తదితరులు



పరిగి: సబ్‌జైల్లో యోగాసనాలు వేస్తున్న సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఖైదీలు



బొంరాస్‌పేట: యోగా ప్రాధాన్యతను వివరిస్తున్న ఎంఈఓ హరిలాల్



దుద్యాల్: చెరువు సమీపాన మైదాన ప్రాంతంలో యోగా చేస్తున్న అధికారులు

యోగాతో ఆరోగ్యం

ప్రతిఒక్కరూ నిత్యం యోగాసనాలు సాధన చేయాలని గురువులు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ఉపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగాసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. అనంతరం గురువులు యోగాసనాలు వేసి చూపించారు. దీంతో శారీరకంగాను, మానసికంగాను దేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చన్నారు.



దోమ: జిల్లా పరిషత్ పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



ధారూరు: కుక్కింద పాఠశాలలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



తాండూరు టౌన్: ఆర్యవైశ్య కల్యాణ మండపంలో..



అనంతగిరి: మదన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



యాలాల: యోగా చేస్తున్న మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా తదితరులు



కొడంగల్: గురువు శ్యామలయ్య గౌడ్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మురహరి



మోమిన్‌పేట: ఏన్కతలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



కొడంగల్ రూరల్: అప్పాయిపల్లి రామస్వామి చెరువు దగ్గర ఈజీఎస్ సిబ్బంది, ఎంపీడీఓ ఉషశ్రీ



కుల్కచర్ల: ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్లో మానవహారంలో విద్యార్థులు



సహకార కార్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న పాలకవర్గం నాయకులు

రైతుల అభివృద్ధే సహకార సంఘాల ధ్యేయం

పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కనకం మొగులయ్య

కుల్కచర్ల: రైతుల అభివృద్ధే సహకార సంఘాల ధ్యేయమని కుల్కచర్ల పీఏసీఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. శనివారం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించి సంఘం కార్యక్రమాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కుల్కచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కుల్కచర్ల, చౌడాపూర్ మండల కేంద్రాల్లో సీఎస్సీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ దుకాణసముదాయాల ఏర్పాటుకు తీర్మానం చేశారన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో రెండు గోదాముల నిర్మాణం, పెట్రోల్ బంకుల నిర్మాణానికి ప్రతిపాదనలను చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా «ఏక్ పేడ్ మాకే నామ్» అనే కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీసీఓ నాగార్జున, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రియాంక, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, సీఈఓ బక్కారెడ్డి, డైరెక్టర్లు కొండయ్య, నర్సింలు, అమ్లానాయక్, భీమయ్య, సార నర్సింలు, సత్యమ్మ, రత్నమ్మ సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి

షాద్‌నగర్‌రూరల్: పర్యావరణాన్ని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతిరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం యోగసనాలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వృత్తిలో భాగంగా న్యాయవాదులకు మానసిక ఒత్తిడి ఉంటుందని, ప్రతి రోజు యోగా సాధనచేస్తే మానసిక ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల కల నెరవేర్చడమే లక్ష్యం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రశాంత్



కొడంగల్ రూరల్: ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్

కొడంగల్ రూరల్: పేదల కల నేరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారిగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించుకోవాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి..

దుద్యాల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గిరిజన తండాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్ పేర్కొన్నారు. సంత్రకుంట తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇళ్లు కూడా మంజూరు కాలేదని విమర్శించారు. అనంతరం భూమి పూజతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆకారం వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సీనియర్ నాయకుడు సీతారాం నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, నాయకులు కృష్ణయ్య, రాహుల్ నాయక్, శల్య నాయక్, రతన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించనున్నట్లు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంటమీది వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ అందజేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇస్తామని పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్ల: ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ అందిస్తున్న కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య



దుద్యాల్: సంత్రకుంట తండాలో భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్



తాండూరు టౌన్: నివాళులర్పిస్తున్న టీజేఎస్, ప్రజా, ఉద్యమ సంఘాల నాయకులు



బొంరాస్‌పేట: ఎమ్మార్సీ వద్ద జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీవీవీ కార్యదర్శి రవీందర్‌గౌడ్ తదితరులు



దుద్యాల్: జయశంకర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

జయశంకర్ ఆశయ సాధనకు కృషి

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాటం చేసిన వ్యక్తి, తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో రాజకీయనాయకులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు కోరారు.



కుల్కచర్ల: విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నివాళులు

దాతల సహకారం మరువలేనిది

ప్రత్యేకాధికారి కృష్ణయ్య

చేవెళ్ల: మంచి నీటి సమస్య తీర్చేందుకు దాతలు చేసిన సహకారం మరువలేనిదని అంతారం ప్రత్యేకాధికారి, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండలంలోని అంతారంలో శనివారం మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి లక్ష రూపాయల సొంత ఖర్చులతో బోర్‌మోటార్‌ను ప్రత్యేకాధికారి సమక్షంలో గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న బోరుబావిలలో ఉన్న నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు బోరుమోటార్ బిగిస్తే బాగుంటుందని గుర్తించి దాతల సహకారం కోరామన్నారు. అడగగానే దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం దాతలు, ప్రత్యేకాధికారిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మిర్జాగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, సీనియర్ నాయకులు వెంకటేశ్‌బాబు, సీహెచ్ సుధాకర్, సత్యనారాయణ, పాషా, అనంతయ్య, తరుణ్, ప్రవీణ్, మానిక్యం, నాగేశ్, మణికంఠ, వీరాజంనేయులు, సిరాజ్, హరి, అనిల్, రామస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.